వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## రైతులు నష్టపోకుండా చూడడమే లక్ష్యం : కొండా నరేంద్ర

మొలకలచెరువు, జనవరి 8 ప్రభాతవార్త :

వెనుకబడిన ప్రాంతమైన తంబళ్ళపల్లె నియోజకవర్గంలో రైతుల అభివృద్దే తమ లక్ష్యమని కొండానరేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ చేసే రైతులెవరూ బాగుపడడ లేదంటూ రైతులను ఆదుకోవడానికి ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదని కేవలం రైతులను ఓటింగ్ మిషన్‌గా మాత్రమే పరిగణిస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేపై పరోక్ష విమర్శలు చేశారు. ఒకరు బెంగుళూరు, మరొకరు పుంగనూరు అంటూ ఎద్దేవా చేశారు. ఏ రోజు కూడా రైతులు పక్షాన నిలబడి మాట్లాడింది. లేదంటూ రైతులకు ఎలాంటి ప్రయోజనాలను చేకూర్చులేదని ఎద్దేవా చేశారు. మనకు బెంగళూరు పుంగనూరు వద్దని మన ప్రాంతాన్ని మనమే అభివృద్ధి చేసుకొవాలని కొనియాడారు. భవిష్యత్తులో వ్యవసాయాన్ని ఉపాధి హామీతో అనుసందానం చేసి ప్రక్రియ గత 15సంవత్సరాలు నుంచి కార్యరూపం, దాల్చలేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వ్యవసాయానికి ఉపాది హామీతో అనుసందానం చేయడానికి ఎంపిగా నేను గెలిచినా వెంటనే పార్లమెంటులో రైతుల తరపున పోరాడి ఉపాధి హామీకి వ్యవసాయాన్ని అనుసంధానం చేస్తానని తెలిపారు.



## తన ఫోన్ ఆస్ట్రేలియా వ్యక్తులు హ్యాక్ చేశారు - ఎస్పీకి ఫిర్యాదు చేసిన రాచమల్లు

కడప క్రైం, జనవరి 8, ప్రభాతవార్త: తన ఫోన్ను ఆస్ట్రేలియా వ్యక్తులు హ్యాక్ చేశారని సోమవారం జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.50లక్షలు డబ్బులు కూడా తన ఖాతాలో నుంచి ముట్టినట్లు పేర్కొన్నారు. ఎవరూ హ్యాక్ చేశారనేది కచ్చితంగా తెలియలేదని తనకు దేశంలో శత్రువులు తెదేపా వారే అని సూచించారు. రామచంద్రయ్యకు నాలుగేళ్ల కిందట వైకాపా అరాచక పార్టీ అని తెలియదా అని ప్రశ్నించారు. తెదేపా గెలుస్తుందని ఏదో ఒక పదవి కోసమే పార్టీ మారారని వచ్చే ఎన్నికల్లో వైకాపా గెలుపు ఖాయమని జోష్యం చెప్పారు.



## సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, జనవరి 8 ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. సోమవారం మండలంలోని ఏడు పంచాయతీల్లో రూ.5కోట్లతో 13గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి సేవలను సంక్షేమ సేవలను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా పరిపాలన ప్రజలకు మరింత చేరువ అయ్యిందన్నారు. గ్రామ సచివాలయవ్యవస్థ పాలనను విప్లవాత్మక మార్పులు రావడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు వాలంటీర్ల ద్వారా అందుతున్నాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సాలమ్మ, రాజేశ్వరి, బండి శశికళ, ఈశ్వరమ్మ, పాతిమాబీ, సిద్దల దీపి, ఎంపిటిసిలు సుబ్బలక్ష్మి, నందినితాజ, నీరుగట్టుమేరీ, సచివాలయ కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, విండో ఛైర్మెన్ దండు క్రిష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ కత్తిరాజు, జేసిఎస్ కన్వీనర్ నాగరాజు,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి

### :ప్రభుత్వంలో పెద్దలుగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత
### : ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు పెద్దపీట :చంద్రబాబు ప్రభుత్వంలో చిన్నచూపు
### : డిప్యూటి సీఎం నారాయణ స్వామి



బద్వేలు, జనవరి8 (ప్రభాతవార్త ): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అనేక పదవులు అప్పచెప్పి పరిపాలన చేసేవిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత కల్పించాలనిడిప్యూటి సీఎం నారాయణస్వామి అన్నారు. సామాజిక సాధికార యాత్ర బద్వేలులో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇవ్వడమేకాకుండా ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పించి చట్టసభలలోను , శాసనసభ్లలోను, కార్పోరేషన్లలోను , డైరెక్టర్లుగా పరిపాలించే విధంగా వారికి ప్రోత్సాహమివ్వడం దేశంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు రాష్ట్రంలో నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని ఇదంత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత అన్నారు. ముఖ్యమంత్రి పక్కన కూర్చునేంత ప్రాధాన్యత వెనుకబడిన వర్గాలకు ఇచ్చారంటే ఇంతకన్నా ఏ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం చేస్తుందో చెప్పాలన్నారు. జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ద్వారాఅన్ని వర్గాలకు న్యాయం జరగడమేకాకుండా దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలలోకి డబ్బులు పడేలా

చేయడంలో ఎంతో కృషిచేశారన్నారు. ఒక కులానికి ఒక్కో కార్పోరేషన్ ద్వారా ప్రతి ఒక్కరికీ స్థానం కల్పించడం జరిగింది. మాల, మాదిగలు అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని ఎంతోమంది ప్రజాప్రతినిధులుగా చట్టసభలలోను ఎమ్మెల్యేలుగా , మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా స్థానం కల్పించారన్నారు. మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారని , గతంలోకంటే మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ ని 25 లక్షలకు పెంచి పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టిపెట్టలేదని నేడు కేరళకంటే ఏపీ విద్యలో ముందున్న విషయాన్ని గుర్తుచేశారు . ఇంగ్లీషు మీడియం ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు విద్యా బోధన అందిస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కడప మేయర్ సురేష్‌బాబు, నెల్లూరు మేయర్ స్రవంతిలు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలలో ఉన్న మాలాంటి ఎంతోమందికి పదవులు కట్టబెట్టి పరిపాలన చేసేవిధంగా మమ్మల్ని ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. టీడీపీలో ఎస్సీ,ఎస్టీలు అంటే చంద్రబాబు చిన్న చూపు చూసేవారని , ఈరోజు అదే వర్గానికి గిరిజన మహిళ అయిన నాకు నెల్లూరు మేయర్ గా స్థానం కల్పించారన్నారు. ఇన్ని సంవత్సరాలుగా జిల్లాలో అగ్రవర్గాలు ఉన్నప్పటికీ బీసీ అయిన నాకు ప్రత్యేక స్థానం కల్పించడం జరిగిందని కడప మేయర్ సురేష్‌బాబు అన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నంద్యాల ఎమ్మెల్సీ ఇషాక్ లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో యాదవులకు పెద్ద పీట వేయలేదని ఈరోజు మంత్రులలో 15మంది బీసీ మంత్రులు ప్రభుత్వంలో పెద్దలుగా ఉన్నారని, ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు అనేక పదవులు ఇచ్చిన ఘనత జగన్‌దే అన్నారు. మైనార్టీలకు ప్రత్యేక స్థానం కల్పించారన్నారు. ఎమ్మెల్యే సుద మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనలేని కృషిచేశారని , 1800 కోట్లు నేరుగా పేదల ఖాతాలలోకి వేశారన్నారు. విద్య, వైద్యంలో ప్రత్యేక దృష్టిపెట్టారని ఈరోజు బద్వేలులో 3 అర్బన్ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఒక డయాలసిస్ కేం ద్రం ఏర్పాటు చేసి వైద్యసేవలందిస్తున్నారన్నారు. సెంచురీ పరిశ్రమ బద్వేలు ప్రజలకు ఒక వరమన్నారు. బ్రహ్మంసాగర్‌లో 16 టీఎంసీల నీటిని ఉంచి ప్రతి ఎకరానికి నీరు అందిస్తున్నారన్నారు. ఇదంతా ముఖ్యమం త్రి బద్వేలుపై ఉన్న ప్రేమతో చేయడమేకాకుండా ఒక దళితురాలైన నాకు ప్రత్యేక స్థానం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసిగోవిందరెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మన్ రమణమ్మ, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, హస్తకళల ఛైర్మన్ విజయలక్ష్మి మార్కెట్‌యార్డు ఛైర్మన్ లక్ష్మిదేవి, కుడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, ఛైర్మన్ సంబటూరు ప్రసాదరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బంగారుశ్రీనయ్య, శింగమాల వెంకటేశ్వర్లు, రాజీవ్‌బాష, మార్కెట్‌యార్డు మాజీ వైస్ ఛైర్మన్ కరెంటు రమణారెడ్డి, వైస్ ఛైర్మన్ నాగం సుబ్బారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సుందరరామిరెడ్డి, కేశవరెడ్డి, అల్లా బకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోపాలస్వామి, సాయిక్రిష్ణ, పీవీఎన్ ప్రసాద్, పోలిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కేవి.సుబ్బారావు, డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, అనిల్‌కుమార్, బిజ్జం రమణయ్య , ఆవుల శ్రీను, తోట నాగేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, ఓబులరెడ్డి, దుద్దకూరి సత్యం, మాధవరెడ్డి,ముడమాల ప్రభాకర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ మీనాక్షిరెడ్డి, డాక్టర్ కోటా సుమన్, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, అడ్వకేట్ బ్రహ్మారెడ్డి, అంబవరం భాస్కర్‌రెడ్డి, శింగసాని శివయ్య, బోడపాడు రామసుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ పెసల నాగరాజ తదితరులు పాల్గొన్నారు

## రీజనల్ స్థాయి అధికారి గైర్హాజర్ పై
# గుసగుసలు..?
### కమిషనర్ కు ఫిర్యాదా..?



రాజంపేట జనవరి 8,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 28,29 తేదీల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం అత్యంత అద్భుతంగా జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన వైఎస్ఆర్ జిల్లాలో జరగడం ఎంతో గర్వకారణం.ఎన్నడు ఇంత భారీ కార్యక్రమం ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన దాఖలాలు లేవు.అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కడప జిల్లాలోని నిర్వహించినట్టు ఆదేశాలు జారీ చేయడంజరిగింది.అయితే ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులతో పాటు రాష్ట్ర స్థాయి విద్యాశాఖ అధికారులు కూడా జిల్లాలో ప్రధానంగా ఉండి హాజరు కావలసిన రీజనల్ స్థాయి అధికారి గైర్హాజరైనట్లు జిల్లాలోని అధికారులు గుసగుసలాడుతున్నట్లు బుధవారం విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది.సాధారణంగా ఎక్కడైనా ప్రత్యేకమైన పనులు ఉండి విండి విధిలేని పరిస్థితిలో కార్యక్రమానికి హాజరు కాలేకపోతే సర్వసాధారణం.మామూలుగా ఎక్కడున్నా సరే రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధిత రాష్ట్రవ్యాప్తంగా ఉండే అందరు అధికారులు తప్పక హాజరు కావాలి.ఇది నిర్దిష్టమైన ముఖ్యమంత్రి ఆదేశం కూడా ఈ కార్యక్రమం కడప జిల్లాలో అత్యంత అద్భుతంగా జరిగి రాష్ట్రానికి వన్నె తెచ్చే విధంగా ఉంది.దీనాకోసం సహకరించిన ఉపాధ్యాయులు ఎంఈఓ లు ఇతర అధికారులకు మంగళవారం ఉమ్మడి జిల్లాల తరపున డిఈఓ విందు కూడా ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలుస్తోంది.అందరూ సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఎంత అద్భుతంగా నిర్వహించగలిగామన్న యోచనతో అందరిని కలగలిపి విందు కూడా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది.ఈ సందర్భంగా ఇంత భారీ కార్యక్రమానికి సంబంధిత రీజనల్ స్థాయి అధికారి గైర్హాజరపై కడప ఉమ్మడి జిల్లాల అధికారులు ఒకవైపు బాధపడుతూనే,గుసగుసలు బాగానే వినపడినట్లు తెలుస్తుంది.దీనిపై కొంతమంది అధికారులు కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేయాలన్న యోచనలో ఆలోచిస్తున్నట్లు అలస్యాంగా తెలుస్తుంది.సాధారణంగా విద్యార్థులకు నిర్వహించే ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం భావితరాల శాస్త్రజ్ఞులను తలపిస్తుంది ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు మంచి చేయూతనిచ్చి వారిని మంచి శాస్త్రజ్ఞులుగాతయారు చేసేందుకు,రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు వారి వారి విధి విధానాలను అనుభవాలను పిల్లలకు తెలియజేసి భవిష్యత్తులో వారు మంచి శాస్త్రజ్ఞులుగా తయారైందుకు తోడ్పాటు నివ్వాల్సిన అధికారులు గైర్హాజరై అటువంటి కార్యక్రమాల పట్ల కన్నెత్తి కూడా చూడకపోవడం,ఆశ్చర్యకరంగా ఉందని వారు అనుకుంటున్నట్లు తెలుస్తుంది.దీన్ని బట్టి చూస్తే ఆ శాఖలో అధికారులు స్థానాలు,కుర్చీల పట్ల బాగానే పోరాటాలు అంతర్గత వ్యత్యాసాలు పైరవీలు జరుగుతున్నట్లు కూడా ఈ అధికారులు గుసగుసలు ద్వారా తెలుస్తుంది.ఏది ఏమైనప్పటికీ బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికారి హాజరు కానప్పటికీ కూడా దానిని నిర్వహించే అధికారి అందర్నీ కలుపుకొని కష్టపడి జిల్లాలకే కాకుండా రాష్ట్రానికి కూడా మంచి పేరు తెచ్చిపెట్టి అందరి సహాయాన్ని కోరిన అధికారి దాని పట్ల తనదైన శైలిలో బాధ్యతలు నిలుపుకొని కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడం పట్ల జిల్లాలోని అందరి అధికారులు ఆ అధికారిని,అభినందించడం విశేషమనిచెప్పోచ్చు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న : ఎమ్మెల్యే మేడా

వీరబల్లి,జనవరి08,ప్రభాత వార్త :



ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి తెలిపారు. సోమవారం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్దిదారుల కు పంపిణీ చేశారు. ముందుగా లబ్దిదారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తండ్రి ని మించిన తనయుడు గా చెప్పిన మాట ప్రకారం అవ్వ తాత లకు 3వేల రూపాయలు ఫించన్ పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో వుండాలన్నాది జగనన్న ధ్యేయమన్నారు. పేద ప్రజల్లో ఇరునవ్వు చూడాలన్నదే ఆయన ఆకాంక్ష అని చెప్పారు. కుల మత పార్టీ బేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఆయన ప్రవేవ పెట్టిన సంక్షేమ పథకాలు అందాలన్నాదే ఆయన కోరిక అని తెలిపారు. ఈ కార్యక్రమమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, మండల యువ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, మండల స్పెషలాఫీసర్ జాకీర్ హెుస్సేన్, విఆర్ విధ్యాసంస్థల అధినేత విఆర్ వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ సభ్యులు శివరాం గౌడ్, జిల్లా బిసి సంఘం నాయకులు మోడెం నాగభూషణం, సర్పంచులు నేతి ఆంజనేయులు, నాగిరెడ్డి,రవి, స్వామి,సిబ్బంది, పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

## పల్లెపల్లెనా.. గ్రామ గ్రామానా వీధి... వీధినా
# ప్రతి ఇంటినీ సందర్శించిన శ్రీకాంత్‌రెడ్డి

రాష్ట్రంలోనే రికార్డుస్థాయిలో ఇంటింటా శ్రీమంతుడు శ్రీకాంత్‌రెడ్డి

గడప గడపకు అందిన సంక్షేమం, ప్రజల మోమున సంతోషం.. జగనన్న జనరంజక పాలనకు సంకేతం.

సంబేపల్లి జనవరి 08, ప్రభాతవార్త

జగనన్న ప్రభుత్వం తమ పాలనలో సాధించిన ప్రగతి, సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాయచోటి నియోజకవర్గంలో ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి యజ్ఞంలా నిర్వహించి రాష్ట్ర స్థాయంలో రికార్డు సాధించారు. నియోజకవర్గ పరిధిలోని మొత్తం 98 సచివాలయాల పరిధిలో నేటితో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఒక లక్షకు పైగా ఇళ్లను 186 రోజులు ఆయన సందర్శించారు. ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా పల్లెపల్లెనా, గ్రామ గ్రామనీ, వీధివీధినా ప్రతి ఇంటినీ శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. ఇంటా శ్రీకాంత్‌రెడ్డికి స్వాగతాలు, ఆత్మీయ ఆదరణ, ఆప్యాయతలు లభించాయి. శ్రీకాంత్‌రెడ్డి రాకతో ఊరూరా ఉత్సాహ భరిత, పండుగ వాతావరణం నెలకొంది. అని న్న ప్రాంతాలలోనూ, అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభించింది. 98 సచివాలయాల పరిధిలో షెడ్యూల్ ప్రకారం ఎంచుకున్న గ్రామాలు / వార్డులలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలను అప్యాయంగా శ్రీకాంత్‌రెడ్డి పలుకరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి వారి సమక్షంలోనే అధికారులతో మాట్లాడి పథకాలు అందేలా చేయడంలో సఫలీకృతులయ్యారు. సమస్యల పరిష్కారం దిశగా శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం



సాగిందని చెప్పవచ్చు. కొన్ని కొని న్న రోజులలో ఉదయం 5.30గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తే రాత్రి 9గంటల వరకు నిర్విరామంగా నిర్వహించచినన సందర్బాలు ఉండడం విశేషం. ఒకవైపు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండడం, నియోజకవర్గ, జిల్లా వ్యాప్తంగా జరిగే అభివృద్ధి, ప్రభుత్వ, ప్రయివేట్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, మరోవైపు రాష్ట్ర రాజధానిలో నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులను కలవడంతో పాటు వీటు వీలున్నప్పుడల్లా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా శ్రీకాంత్‌రెడ్డి పూర్తి చేశారు. ప్రజలకు మంచి చేసినందునే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలిగామని ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు చూపిన ఆదరాభిమానాలు మరువలేనన్నారు. తన 20 ఏళ్ల రాజకీయ జీవితంలో 500కి.మీ. మేర మండుటెండలో జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర, పలుమార్లు దళితవాడల్లో పల్లెనిద్ర, నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగైదుసార్లు ప్రతి ఇంటినీ సందర్శించడం, ప్రతి రోజూ ప్రజలతో మమేకం కావడం, గండి నుంచి తిరుమలకు పాదయాత్ర, సమైకాంధ్ర ఉద్యమంలో అనేకసార్లు నిరాహారదీక్షలు చేపట్టడం, జిల్లా సాధన, అభివృద్ధి విషయంలో ఎన్నో మార్పులు చేసినా, చేయాల్సిన అభివృద్ధి ఎంతో ఉందన్నారు. భౌగోళికంగా ప్రతి వీధి మూలాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ప్రతిదీ నిత్యం కళ్లలో మెదులుతుంటాయన్నారు. ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానన్నారు. ప్రజల ఆకాంక్షే తన ఆకాంక్ష అని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## మతసామరస్యానికి వైకాపా ఓ కేంద్ర బిందువు - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



బి.కొత్తకోట, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కుల మతాలకు అతీతంగా సంక్షేమం అందించడంలో వైకాపా ఓ కేంద్ర బిందువుగా నిలిచిందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కొనియాడారు. సోమవారం ఆయన బి.కొత్తకోట నగర పంచాయతీ బైపాస్ రోడ్డులోని మజీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైకాపా ప్రభుత్వంలో మైనార్టీ ముస్లింలకు పెద్దపీట వేసి వారి అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించినట్లు చెప్పారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అదనంగా వారి సమస్యల పరిష్కారంలో ముందుంటానన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో మరో మారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట నగర పంచాయతీలోని ముస్లిం మైనార్టీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో వరుస చోరీలు
## బయపడుతున్న వ్యాపారస్తులుపది రోజులలో రెండు సార్లు చోరీలు

ఒంటిమిట్ట జనవరి8ప్రబాతవార్త: మండ ల కేంద్రమైన ఒంటిమిట్టలో దొంగలు హల్ చల్ చేస్తున్నారు. వరుస చోరీలకు పాల్పడుతున్నరు.ఇందుకుగాను దొంగలు కడప -చెన్నైప్రదాన రహదారిలోని ఆంగళ్ళను టార్గెట్‌గా ఎంచుకున్నట్లు తెలుస్తున్నది.గత నెల27 వతేదీన ఇదే ప్రాంతలోని రెండు ఆంగళ్ళలో చోరీలు చేశారు. ఆది మరువక ముందు దొంగలు ఆదివారం రాత్రి ఒక కరెంట్ షాపు, రెండు బట్టల దుఖాణాలు,ఒక ఫ్యాన్సీ షాపులలో చోరీ చేశారు.చోరీ జరిగిన షాపులు పోలీస్‌స్టేషన్‌కు ఆతి సమీపంలోనే వున్నాయి. గదిలకు బీగాలను పగుల గొట్టి దొంగతనాలు చేశారు. గత నెల 27 వతేదీనజరిగినషాపులోనే తిరిగి ఆదివారం రాత్రి చోరీ చేశారు. ప్రదీప్‌కుమార్, సోమిశెట్టి మనోహర్‌బాబు, రెంటాల రాజేష్ లకు చెందిన షాపులలో చోరీలు జరిగాయి.ప్రదీప్‌షాపులోసుమారు 10వేల రూపాయాలునగదు,మనోహర్‌బాబు షాపులోసుమారు 8వేలు విలువ చేసే సామాన్లు పోయినట్లు తెలిపారు. ఆలాగే రాజేష్ బట్టల షాపులో సుమారు 20 వేలు విలువ చేసే బట్టలు పోయినట్టు తెలిపారు.ఒంటిమిట్టలో వరుస చోరీలు జరుగుతుండడంతో వ్యాపారస్తున్న భయాందోళనకు గురి అవుతున్నరు. ఇలా ఆయితే మేము ఎలా జీవించాలని ఆదోళన చేందుతున్నరు.ఇంటిని వదిలేసి రాత్రి వేళ షాపుల వద్ద పడుకోవాలనా ఆని ఆవేదన వ్యక్తం చేస్తున్నరు. వరుస చోరీలు జరుగుతున్న పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వ్యాపారసులుఆంటున్నారు.ఇప్పటికైనా పోలీసు ఆదికారులు దొంగలను పట్టుకుని చోరీలు జరకుండా తగినచర్యలు తీసుకోవాలని వ్యాపారస్తున్న కోరుతున్నరు. చోరీల విషయం తెలియడంలోసిఐ పురుషోత్తంరాజు, యస్ఐ మ దుసూదన్‌రావులు చోరీ జరిగిన షాపులను పరిశీలించారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామనివారు తెలిపారు.





## సామాజిక సాధికార యాత్ర విజయవంతం

:పలువురు నాయకులు, కార్యకర్తలకు అబినందనలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు

బద్వేలు రూరల్, జనవరి8 (ప్రభాతవార్త ): బద్వేలు పట్టణంలో సోమవారం చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతానికి కృషిచేసిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలువురికి ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలతో పాటు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో లో జరిగిన సామాజిక సాధికార యాత్రకు వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలందరూ నియజకవర్గ స్తాయినుంచి విశేష సంఖ్యలో పాల్గని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, పేదల జీవితాలు బాగుపడాలన్నా ముఖ్యమంత్రిజగన్‌తోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికలలో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. సోమవారం ఎన్‌జీవో కాలనీలోని సగర కార్పోరేషన్ ఛైర్మన్ గానుగపెంట రమణమ్మ, శ్రీనయ్య, స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని అక్కడి నుంచి సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా బహిరంగ సభ వద్దకు చేరుకున్నారు.




## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు
## పరారీలో షాపు యజమానులు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో సోమవారం సాయంత్రం ఆకస్మికంగా విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలపై మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కడపకు చెందిన రెడ్డప్ప ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఇ.బాలగంగాధర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ కెవి విజయకిషోర్, స్థానిక మండల అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించారు. ఇటీవల కాలంలో రైతులకు నకిలీ ఎరువులు అందజేస్తున్నారన్న సమాచారం విజిలెన్స్ అధికారులకు తెలియడంతో సోమవారం ఆకస్మికంగా మెరుపుదాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో సంబంధిత ఎరువుల యజమానుల సంబంధిత బిల్లులను, స్టాక్ తదితర వాటిపై నిఘా ఉంచి కొన్నిచోట్ల షాపు యజమానులు వీరి రాక తెలుసుకుని పరారైనట్లు కూడా తెలిసింది. ఏది ఏమైనప్పటికి రైల్వేకోడూరు మండలంలో శాంతినగర్ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను, ఆర్ఎస్ రోడ్డులో ఉన్న ఎరువుల దుకాణాలను గుర్తింపు లేని విధంగా ఉన్నాయని, వీటిపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ మందులను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.



## రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబెతోనే సాధ్యం



ప్రొద్దుటూరు, జనవరి 08, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని డిసీఎస్సార్ కాలనీలో సోమవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపిఇంన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమాక్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పధకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రసూల్, నూర్జహాన్, మాజీ కౌన్సిలర్‌లు మస్తాన్‌బి, సూర్యనారాయణరెడ్డి, ఇస్మాయిల్, జాఫర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, ఆచార్య కాలనీ మార్తల ప్రతాప్‌రెడ్డి, జనసేన నాయకులు రామాజి ప్రసాద్, జీలాన్‌బాష, లక్ష్మణసింగ్, నాగరాజు, బండి విజయ, భాగ్యమ్మ, కొత్తపేట నరసింహారెడ్డి, పట్నం మాబాష, గౌస్ మొహీద్దీన్, నందమూరి షరీఫ్, టిడిపినాయకులు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సంబేపల్లి హైస్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



సంబేపల్లె, జనవరి 8, ప్రభాతవార్త: సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు భోగి మంటలు వేసి సందడి చేశారు. విద్యార్థులు చేసిన కోలాటం, చెక్కభజన, సంప్రదాయ నృత్యాలు పలువు రిని ఆకర్శించాయి. ముందస్తు సంక్రాంతి సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులుసంప్రదాయవస్త్రధారణఆకర్శించాయి. విద్యార్థినీలు వేసిన ముగ్గులు ముచ్చటగొలిపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటనకు అపూర్వ స్పందన



కలికిరి, జనవరి 8, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో సోమవారం పర్యటించిన పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి అపూర్వ స్పందన లభించింది. తమ గ్రామానికి బాబూ ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కిశోర్‌కుమార్‌రెడ్డికి మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. బల్లారి డ్రమ్స్, చెక్కబజన, కోలాటాల మధ్య కిశోర్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన పాత హరిజనవాడలో ఇంటింటికి వెళ్లి బాబూ ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేస్తూ జరగబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నా తెదేపాను గెలిపించాలని కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో తమ నల్లారి కుటుంబం వైపు నడిచి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని గ్రామస్థులు కిశోర్‌కుమార్‌రెడ్డికి చెప్పారు. అనంతరం తెదేపా నాయకులు, కార్యకర్తలు కిశోర్‌కుమార్‌రెడ్డికి పూలమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు ఎ.రంగన్న, ఎ.చంద్రయ్య, కె.ఓబయ్య, బి.వెంకటరమణ, ఎం.ఆనంద్‌రెడ్డి, చిన్నరెడ్డయ్య, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ అధ్యక్షులు వెంకటపతి, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, పీలేరు నియోజకవర్గం తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.అగస్తీశ్వర్, సీనియర్ నాయకులు ఎం.ఆర్.భద్రయ్య, మేడికుర్తి మాజీఎంపీటీసీ వి.జనార్ధన్‌గౌడ్, కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోహన్, టీడీపీ మహిళా నాయకురాలు రోజా, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ యువ నాయకులు పి.సుధాకర్, కె.ఉదయ్‌కుమార్(బద్రి),సి.సురేష్‌కుమార్, ఎ.వెంకటరమణ, సి.గురుప్రసాద్, ఎ.వెంకటరమణ(బాబు), జి.గంగాధర్, ఎ.కిరణ్‌కుమార్, కె.వెంకటరమణ, సీనియర్ నాయకులు జి.గంగాధర్, యువనాయుడు జి.మణిబాబు, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ యువ నాయకుడు మున్వర్ అలీ, ఎ.మురళీ, పంచాయతీ వార్డు మెంబర్ ఎ.శంకరయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



బద్వేల్, జనవరి 08, ప్రభాతవార్త: స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగు రంగుల గాలిపటాలతో, ముత్యాల ముగ్గులతో, పచ్చని తోరణాలతో, హరిదాసు కీర్తనలతో, భోగిమంటలతో పాఠశాల ప్రాంగణం ఎంతో అందంగా కనిపించింది. విద్యార్థిని, విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయలు ఉట్టిపడేలా వస్త్రధారణంలో వచ్చారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగ పాటలకు వివిధ జానపద గేయాలకు చిన్నారులు చక్కగా నృత్యాలు చేయడం అందరిని ఆకట్టుకుంది. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ఏజీఎం నజీర్‌అహ్మద్ మాట్లాడుతూ తెలుగువారు జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ చాలా విశిష్టమైనదని తెలియజేసిశుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ కిశోర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సూర్యుడు ధనస్సు రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే ఉత్తరాయణ పుణ్యకాలమే సంక్రాంతి అని, ఇది రైతుల పండుగ అని తెలియజేశారు. అనంతరం ఏజీఎం నజీర్‌అహ్మద్, ప్రిన్సిపల్ కిశోర్ చిన్నారులకు తలపైన రేగిపండ్లు వేసి ఆశీర్వదించారు. భోగి మంట చుట్టు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరిని ఆకట్టుకున్నది, ఈకార్యక్రమంలో పాఠశాల ఏజీఎం నజీర్‌అహ్మద్, ప్రిన్సిపాల్ కిషోర్, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆక్రమణ తొలగింపు వాయిదా



పుల్లంపేట, జనవరి 8 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో బిట్వేల్ రోడ్డులో ఆక్రమణ తొలగింపు కార్యక్రమం వివాదాల నడుమ 18వ తేదీకి వాయిదా పడిందని తహశిల్దారు కుమార్ తెలిపారు. గత ఆరు నెలలుగా బిట్వేల్ రోడ్డులో పుల్లంగేరు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఆక్రమణ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పోలీసుస్టేషన్ వద్దకు రాగానే రెండు మూడు భవనాలకు సంబంధించి కోర్టులోకేసు ఉండటంతో ఆక్రమణ తొలగింపు కార్యక్రమం నిలిపిపోయింది. ఇటీవలే కోర్టులో కేసులు తొలగించడంతో సోమవారం ఉదయం నుంచి ఇటాచీ మిషన్ పెట్టి ఆక్రమణ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అయితే కోర్టు కేసులు వల్ల బిట్వేల్ రోడ్డులో సిమెంటు రోడ్డు పనులు ఆగిపోవడం జరిగింది. దాంతో తొలగింపు కార్యక్రమాలను చేపట్టి త్వరగా రోడ్డు వేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఆక్రమణల కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో సోమవారం మధ్యాహ్నానికి భవనం తొలగింపు కొంత జరిగిన తర్వాత పెద్దమనుషుల రాకతో మరోమారు వాయిదా పడిందన్నారు. ఈనెల 17 లోపుల ఆమె ఆక్రమణ ఉన్నంతవరకు తొలగించుకుంటామని పత్రం రాసిచ్చిన, కాబట్టి ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. వారు రాసిచ్చిన తేదీ లోపుల తొలగించుకోకపోతే మీ ఇష్టమొచ్చినట్లు చేసుకోండి అంటూ కూడా ఆ పత్రంలో రాశారని తహశిల్దారు పేర్కొన్నారు. 18న వారంతట వారు భవన యజమానులు ఆక్రమణలను తొలగించుకోకపోతే తిరిగి మరలా ఆక్రమణల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తహశిల్దారు కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎస్ఐ, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యుత్తుశాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



పుల్లంపేట, జనవరి 8 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ శివపార్వతి విద్యా సంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులతో కలిసి వైభవంగా సోమవారం నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులైనటువంటి సోము రామయ్య వర్ధంతి రోజు కావడం వల్ల వర్ధంతిరోజు కూడా ఈరోజే కావడం ముఖ్య విశేషం. సంబరాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తహశిల్దారు నరసింహకుమార్ మాట్లాడుతూ ఇలాంటి సంక్రాంతి సంబరాలను పాఠశాలల్లో జరుపుకోవడం ఎంతో మంచిదన్నారు. సంక్రాంతి గురించి ముందుగా చిన్నారులకు తెలియజేయడం వల్ల రాబోయే రోజుల్లో ఏవిధంగా జరుపుకుంటారనే విషయాలను కళ్లకు కట్టినట్టు చూపించడమన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆనందోత్సాహాల మధ్య రంగవల్లులు వేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కా రాకతో కోడూరు విజయం టిడిపిదే

### యువ నాయకులు కాకర్ల నాగార్జున



చిట్వేలి, జనవరి 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులు ఏ కష్టం వచ్చినా ఆర్తకంగా చేయూతనిస్తూ అండగా నిలబడుతున్న ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి జనవరి 18న టిడిపి పార్టీలోకి శుభపరిణామమని, తన రాకతో రైల్వేకోడూరులో టిడిపి విజయం ఖాయమని చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు కాకర్ల నాగార్జున తెలిపారు. సోమవారం ముక్కా రూపానందరెడ్డిని తన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ముందస్తు శుభాకాంక్షలు తెలియపరిచారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో చిట్వేలి మండల పరిధిలో మీరు చేసిన కార్యక్రమాలు జిల్లాలోనే తెలుగుదేశం శ్రేణులకు స్ఫూర్తిగా నిలిచాయని, అదే స్ఫూర్తితో అన్నివర్గాలను కలుపుకుని 30 వేల ఓట్ల మెజారిటీతో కోడూరు గెలుపును నాయకులు చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామని రూపానందరెడ్డి దిశా నిర్దేశం చేసినట్లు యువ నాయకులు నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.కందులవారిపల్లె ఉపసర్పంచ్ బాలు, రెడ్డయ్య, నాయకులు కాకర్ల కోటేశ్వరరావు, తుంగా సుబ్బరాయుడు, బుంగటావుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ సిక్స్ హైవే రహదారిలో భూమి కోల్పోయిన రైతుకు పరిహారం అందలేదు.

**నష్టపరిహారం అందించడంలో కడప జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలి.**

**లెక్కలవారిపలల్లె రైతు భూమిరెడ్డి.సుబ్బిరెడ్డి,**





మైదుకూరు రూరల్,జనవరి 08,ప్రభాతవార్త:కడప జిల్లా మైదుకూరు మండలంలోని గంజికుంట పంచాయితీ లెక్కల వారి పల్లి గ్రామ నివాసి భూమిరెడ్డి.సుబ్బిరెడ్డి వ్యవసాయ పొలంలో గ్రీన్ ఫీల్డ్ సిక్స్ హైవే రహదారికి హద్దులు వేసిన ఇంతవరకు పరిహారం అందలేదు.

గ్రీన్ ఫీల్డ్ సిక్స్ హైవే రహదారి కి 2021 నుండి సర్వే నిర్వహించి భూమికి హద్దులు వేసి అవార్డు ప్రకటించిన.మైదుకూరు రెవెన్యూ కార్యాలయ అధికారులు మాత్రం గ్రామంలోని రైతుల దగ్గర నుండి భూమి సంబంధించిన పత్రాలు తీసుకొని నష్టపరిహారాన్ని రైతులు పేరిట బ్యాంక్ అకౌంట్లో వేసిన భూమిరెడ్డి.సుబ్బిరెడ్డి కి మాత్రం ఇంత వరకు నష్టపరిహారం అందలేదని రెవెన్యూ కార్యాలయానికి వెళితే రైతును చులకన చేసి మాట్లాడటమే కాక మీరు ఏ పార్టీకి ఓటు వేస్తారు అని ప్రశ్నించడమే కాక భూమికి సంబందించిన పత్రాలు మీవి లేవని మళ్లీ ఒకసారి తెచ్చిస్తే చూస్తానని నిర్లక్ష్య సమాధానం చెప్పారని రైతు మీడియా ముందు తన ఆవేదన తెలియజేశారు.

అంతేకాకుండా తన తండ్రి పేరు మీద ఉన్న భూమి కి పరిహారం రాకపోవడంతో అనారోగ్యానికి పాలై ఈ మధ్యకాలంలోనే మరణించాడని తెలిపారు.ఆయన మరణించిన తర్వాత ఆయన పేరు మీద ఉన్న భూమి నష్టపరిహారం కోసం మాకు సంబంధించిన వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో నష్టపరిహారంలో మాకు కూడా భాగం కావాలని ఎమ్మార్వో గారికి లెటర్ ద్వారా తెలియజేయడంతో ఆ నష్టపరిహారాన్ని కూడా నిలుపుదల చేశారని తెలియజేశారు.కాని మా కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములము అయితే భూమిరెడ్డి.సుబ్బిరెడ్డి,అనే నేను బ్రహ్మంగారిమఠం మండలం నుండి చాలా సంవత్సారాల క్రితమే లెక్కలవారిపల్లి గ్రామంలోకి వచ్చి స్థిరపడ్డానని ఇక్కడికి వచ్చిన తర్వాతనే నేను వ్యవసాయ పొలాన్ని కొనడం జరిగిందని ఆ భూమిని నేను మా నాన్న పేరు మీద ఉంచానని ఈ విషయాన్ని మా అన్న,తమ్ముడు,చెల్లెలు,తెలుసుకొని నాకు రావాల్సిన నష్టపరిహారాన్ని రాకుండా రెవెన్యూ కార్యాలయంలో అడ్డంకులు వేస్తున్నారని తెలియజేశారు.ఈ విషయం పై మైదుకూరు రెవెన్యూ కార్యాలయం ఎం.ఆర్.ఒ.మేడం వారు లెక్కలవారిపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలాన్ని చూసి గ్రామంలోని వారిని విచారించాల్సిందిగా నేను కోరిన నా మాటలను రెవెన్యూ అధికారులఉ పట్టించుకోవట్లేదని అంతే కాకుండా నష్టపరిహారంలో కిందిస్థాయి కంప్యూటర్ రికార్డ్ ఆన్లైన్ కిందిస్థాయి కొంతమందికి నిర్లక్ష్యంతో సమాధానం దాటవేత ధోరణితో తెలియజేస్తున్నారని ఇప్పటికైనా రైతుల విషయంలో కడప జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని గ్రాన్ ఫీల్డ్ సిక్స్ హైవే రహవారి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకున్నారు.మధ్యవర్తులు కొంతమంది రెవెన్యూ కార్యాఓ మేము మాట్లాడి పనిచేస్తామని రైతుల దగ్గర ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం.

కొందరు రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బంది చేతివాటం కూడా ఉన్నట్లు సమాచారం.

కడప జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ సిక్స్ హైవే రహదారి కి పోవు వ్యవసాయ పొలాల రైతుల దగ్గర గ్రామాలలోని కొందరు రెవెన్యూ అధికారులు పేర్లు చెప్పి గ్రామాలలో కొందరు మధ్యవర్తులు ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నారని ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కడప జిల్లా పులివేందుల రైతు బిడ్డ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి చెడ్డపేరు రాకుండా రైతులకు అందాల్సిన నష్టపరిహారాన్ని ప్రతి ఒక్కరికి అందేలా మైదుకూరు రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది పనిచేయాలని ఈ విషయంలో పై అధికారులు కడప జిల్లా కలెక్టర్ వారు చొరవ తీసుకోవాలన్ని గ్రామాలలోని రైతులు కోరుకుంటున్నారు.

## ఘనంగా జాతీయ యువజన ఉత్సవాలు



మైదుకూరు జనవరి 8,ప్రభాత వార్త :

జాతీయ యువజన ఉత్సవాలల్లో భాగంగా వివేకనంద జయంతిని పురస్కరించుకొని అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మునిసిపాలిటి పరిధిలోని శెట్టివారిపల్లెజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్వామి వివేకానందా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయురాలు అహల్యాబాయి మాట్లాడుతూ నరెంద్రనాద్ దత్త నుండి స్వామి వివేకనందగా మారి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన స్వామి వివేకానంద జన్మించిన జనవరి 12న భారతీయులు ప్రతి సంవత్సరము జాతీయ యువజనదినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.ఈ దేశ యువతకు స్వామి వివేకానంద స్పూర్తిదాయకమని అంతే కాకుండా ప్రాచాత్యదేశాలలో అడుగు పెట్టిన మెట్ట మెదటి హిందూ సన్యాసి స్వామి వివేకానందఅని అన్నారు.పాఠశాల విధ్యార్థులకు వివిధ రకాల కాంఫీటెషన్ నిర్వహించి బహుమతులను అందజెయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కడప జిల్లా జనవిజ్ఞానిక సాంస్కృతిక కన్వీనర్ ఖాజహుషేన్,గంజికుంట పారెస్టు భీట్ ఆపీసర్ ఈశ్వరమ్మ, ధీప్తీ, వాగ్దాడం శివశంకర్, పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రామాపురం, జనవరి 8, ప్రభాతవార్త: మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ప్రిన్సిపల్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పొగల్‌తో పాటు ఉపాధ్యాయులు వంటా వార్పులు చేశారు. పాఠశాల ఆవరణలో బాలికలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 12 మద్యం బాటిళ్లు స్వాధీనం

దువ్వూరు, జనవరి 8, ప్రభాతవార్త:

మండలంలోని ఎడమడక తనిఖీ కేంద్రం వద్ద 12 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ముందుగా రాబడి సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా చాగలమర్రి నుంచి దువ్వూరు వైపు వస్తున్న ఆటోలో శేషారెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లస్వాధీనంచేసుకున్నామన్నారు. రాజుపాలెం మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు.అక్రమంగాబాటిళ్లసరఫరా చేస్తుండగా అతనిపైకేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేడు పెన్షనర్ల సమావేశం

దువ్వూరు, జనవరి 8, ప్రభాతవార్త: దువ్వూరులోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉదయం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆశాఖ అధ్యక్షుడు సూర్యకృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశంలో లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ, పాత పెన్షనర్ల అడిషనల్ క్యాటం, పుట్టిన తేది, 12వ పీఆర్సీ తదితర అంశాలపై చర్చ జరుగుతఉందన్నారు.

## ప్రజా వ్యతిరేఖ చట్టం యాక్టు 27ను రద్దు చెయాలి,

మైదుకూరు జనవరి 8, ప్రభాత వార్త : ప్రజా వ్యతిరేఖ భూహక్కు చట్టం 37ను రద్దు చెయాలని కొరుతూ సోమవారం మైదుకూరు బార్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జిల్లా కోర్టు పరిధిలోని ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, కమలాపురం బార్ అసోసియోషన్ న్యాయవాదులు స్థానిక రాయల్ కూడలిలో మానవహారం నిర్వహించారు.అనంతరం ర్యాలీగా బయలు దేరి మండల రెవిన్యూ అదికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ చట్టాన్నివెంటనే రద్దు చెయాలని డిమాండుచెశారు, ఈ సంధర్బంగా వక్తలు మాట్లాడుతూ తరతరాలుగా అనుభవిస్తున్న భూములను కోల్పోయే పరిస్థితి ఈ చట్టంద్వార నెలకోందని ,ఆస్తుల రక్షణ న్యాయ విభాగంనుండి తప్పించి అధికారులకు అప్పగించడం దుర్మార్గమని అన్నారు,భూకబ్జా దారులకు ఈచట్టం యెసలు బాటు కల్పించె విధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ అధ్యక్షులు స్థానిక లాయర్లు పాల్గోన్నారు.

## వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్, మెస్ ఛార్జీలు పెంచాలని అదే విధంగా వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, డా.బీఆర్ అంబేద్కర్ గురుకులాలు, మహాత్మ జ్యోతిరావు గురుకులాలుఓ చదువుకుంటున్న 5 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న మెస్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలనితెలిపారు.కార్యక్రమంలోపీడీఎస్‌యూనగర ఉపాధ్యక్షుడు అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



పెండ్లిమర్రి, జనవరి 8, ప్రభాతవార్త: మండలంలోని ఎల్లటూరు సత్య సాయి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రమణారెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పాటలతో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. చిన్నారులు వస్త్రధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టుటౌన్ సీఐపై నిరాధార ఆరోపణలు చేయడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి తగదు

### - పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 8, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు టుటౌన్ సీఐ ఇబ్రహీంను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకొని ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జి జీవీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం తగదని పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అసోసియేషన్ సభ్యుడు స్వామి రాజు, ఆర్ఎస్సై జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రఘునాథ్‌రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.పోలీసు అధికారులు చట్టానికి లోబడి విధులు నిర్వహిస్తారని గుర్తుంచుకోవాలన్నారు. అవాస్తవాలతో వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులపై బురదజల్లడం మానుకోవాలని సూచించారు.

## జూదరులు అరెస్ట్

కడప క్రైం, జనవరి 8, ప్రభాతవార్త: కడప రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆర్.కె.నగర్ కట్టమీద గంగమ్మ గుడి సమీపంలో సోమవారం జూదమాడుతున్న నలుగురిని ఎస్సై నారాయణ తమ సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. వారిలో మలినేని శ్రీనివాసులు, జయపాల్, భాస్కర్, ఆంజనేయులు ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.9650 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.

## టిడిపి పార్లమెంటరీ మైనార్టీ అధికార ప్రతినిధిగా అబ్దుల్ ఖాదర్



ముద్దనూరు, జనవరి 08, ప్రభాతవార్త: టిడిపి పార్లమెంటరీ పార్టీ జిల్లా మైనార్టీ ప్రతినిధిగా ముద్దనూరు మండల మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్‌ను సోమవారం నాడు నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి ఉత్వర్వులుజారీ చేశారు. ఈ సంధర్భంగా అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన టిడిపి నియోజికవర్గ ఇంచార్జ్ భూపేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సురేష్‌నాయుడులకు కృతజ్ఞతలుతెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, టిడిపి సిద్ధాంతాలకు కట్టుబడి అందరి సహాయ, సహకారాలతో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## అటవి శాఖ రీజనల్ సెక్రటరీగా అశోక్‌కుమార్ యాదవ్



ముద్దనూరు, జనవరి 08, ప్రభాతవార్త: రాయలసీమ అటవీ శాఖ రీజనల్ సెక్రటరీగా ఎన్నికైనట్లు ఎఫ్ఆర్ఓ అశోక్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఆంధ్రప్రదేష్ అటవి శాఖ రేంజ్ అధికారి ఎన్నికలను డీఎఫ్ఓ సుబ్బారెడ్డి, రవిశంకర్ శర్మ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ మినర్వా గ్రాండ్ హోటల్ ఆవరణలో ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొనాననరు. ఈ ఎన్నికలలో ముద్దనూరు ఎఫ్ఆర్ఓ అశోక్‌కుమార్ యాదవ్‌ను ఎన్నుకున్నట్లు వివరించారు.

## మత సామరస్యాన్ని చాటుతూ ముస్లిం సోదరునికి అక్షింతలు

ప్రొద్దుటూరు, జనవరి 08, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ముస్లిం సోదరుడు ఎస్కే గౌస్‌కు శ్రీరామ భూమి జన్మభూమి ఆయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలుఅందించిన ప్రకాష్‌నగర్‌కు చెందిన కంభం వెంకటేశ్వర్లు మరియు ప్రజలు మతసామరస్యాన్ని చాటిచెప్పారు. సోమవారం స్థానిక రాముల దేవాలయం వద్ద అక్షింతలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబండి పుల్లయ్య, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, రవికుమార్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

### - గంగాధర్ నెల్లూరు ఎన్నికల పరిశీలకులు సాయి కిశోర్‌రెడ్డి



ఓబులవారిపల్లె, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాల సముచిత స్థానం కల్పిస్తూ ప్రజా జనరంజక పాలన అందిస్తోందని గంగాదర్ నెల్లూరు ఎన్నికల పరిశీలకులు వత్తలూరి సాయికిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ అందరికీ సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీలు గౌరీశంకర్ రాజు, సుమిత్ర, జడ్పీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, తహసీల్దారు పుల్లారెడ్డి, ఎండీవో విజయారావు, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె ఐసీడీఎస్‌లో ఒకే కార్యకర్త విధులకు హాజరు

### - సీడీపీవో నాగవేణి



తంబళ్లపల్లె, జనవరి 8, ప్రభాతవార్త: తంబళ్లపల్లె ఐసీడీఎస్ పరిధిలోని ఓ అంగన్‌వాడీ కార్యకర్త విధుల్లోకి హాజరైనట్లు సీడీపీవో నాగవేణి విలేకరులకు తెలిపారు. ఐసీడీఎస్ పరిధిలోని పెద్దమండెం మండలం సిద్దవరం పంచాయతీ జల్లావాండ్లపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లోని కార్యకర్త శ్యామలమ్మ ఈనెల 5వ తేదీ నుంచి విధుల్లోకి హాజరైనట్లు తెలిపారు. ప్రతి సెంటర్‌లో బాలింతలకు పోషకాహారం అందివ్వడంతో పాటు చిన్నారులకు పాలతో పాటు బాలామృతం సకాలంలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.

## ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయండి



తంబళ్లపల్లె, జనవరి 8, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం సంకల్పించిన ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, కార్యదర్శులతో సమీక్షించారు. ఈనెల 14వ తేదీ నుంచి మండల స్థాయిలో జరిగే క్రీడలను ఎసైతం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించాలన్నారు. పోటీలను కన్నెమడుగు పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు. క్రికెట్ పోటీల కోసం కృపలకోట మండలంలో నిర్వహణకు అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ స్థాయి క్రీడాకారులకు రూ.35వేలు, రూ.15వేలు, రూ.5వేలతో పాటు మెమెంటోలు అందజేయడం జరుగుతుందన్నారు. అధికారులు, కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉధృతంగా వర్షంలోనే అంగన్‌వాడీల సమ్మె

తంబళ్లపల్లె, జనవరి 8, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యల సాధన కోసం వర్షంలోనే సమ్మె ఉధృతంగా నిర్వహించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. 27 రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

